నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక


తెలంగాణ జిల్లాలు

శనివారం 06, ఏప్రిల్ 2024 | పేజీలు: 04




# మైలారం గ్రామంపై క్వాజ్ మైనింగ్ పిచ్చి

- జీవనాధారమైన గుట్ట జోలికి వస్తే ఊరుకునేది లేదు..
- అవసరమైతే ప్రాణాలు కూడా లెక్క చేయం
- వివాదాస్పదంగా మారిన మైలారం గుట్ట..
- జెసిపి యంత్రంతో కొండలు తొవ్వేందుకు ప్రయత్నం చేసిన క్వాజ్ మైనింగ్ కంపెనీ
- పోలీసుల జోక్యంతో మైనిగ్, గ్రామస్తులకు నచ్చజెప్పిన వైనం
- తప్పుడు తీర్మానాలతో గ్రామస్తులను మోసం చేసిండ్రు
- ఒక్కరోజు బ్రేక్ పడ్డ మైలారం గుట్ట?



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)–చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 5:

మైలారం గుట్టపై క్వాజ్ మైనింగ్ కంపెనీ అన్ని ఆధారాలతో ముందుకు వచ్చి గుట్ట పనులకు శ్రీకారం శుక్రవారం చుట్టేందుకు ముందుకు రావడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ బల్మూరు మండల మైలారం గ్రామానికి అనుసరించుకొని దాదాపు 120 ఎకరాల విస్తీర్ణంతో మైలారం గుట్ట ఉంది. ఈ గుట్టకు అనుసరించుకొని గ్రామంలో 500 ఇండ్లు ఉన్నాయి. దాదాపు 1200 పై చిలుకు ఓట్లు ఉన్నాయి. మొత్తం జనాభా 1500 కు పైగా ఉన్నారు. మైలారం గుట్ట మైనింగ్ వారికి అప్పజెప్పడంతో గ్రామస్తులు తీవ్ర అగ్రహంతో ఉన్నారు. శుక్రవారం క్వాజ్ మైనింగ్ కంపెనీ డైరెక్టర్ వేణు మైలారం గుట్ట పనులు చేపట్ట దానికి జెసిపి యంత్రంతో పనులు చేయడానికి శ్రీకారం చుట్టేందుకు ముందుకు వచ్చారు. మిగతా 2లో..



# కళా రథకుడు డాక్టర్ మల్లెపూల వెంకటరమణకు ఆత్మీయ సత్కారం

హిమాయత్ నగర్, (నేటి ఫోకస్‌న్యూస్)–ఫిబ్రవరి 05 :

హిమాయత్ నగర్ శ్రీముఖి కాంప్లెక్స్‌లో సాంస్కృతిక స్టూడియో సంతోష్ ఆర్ట్స్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గాయకుడు పౌరాణిక జానపద నటులు చంద్రశేఖర్ శాస్త్రి జన్మదిన సందర్భంగా సాంస్కృతిక రంగాల నుండి గాయని గాయకులు తనదైన శైలిలో భారతీయ సాంస్కృతి ఉట్టిపడే విధంగా విన్యాసాలతో ప్రదర్శనలు ఇవ్వడం జరిగింది. చంద్రశేఖర్ శాస్త్రి అర్జునుడు పాత్రను ఏకపత్రాభినయం ప్రదర్శింపజేశారు ప్రేక్షకులను రంజింప చేశారు. ఆనందంతో ప్రేక్షకులు మిగతా 2లో..

# బీఆర్ఎస్ అంటేనే.. పేదల, ప్రజల పార్టీ

- కాంగ్రెస్, బిజెపిలో చేరిన నాయకుల్లారా.. స్వాగతిస్తున్నాం మళ్ళీ పార్టీలోకి రండి..
- నాగర్ కర్నూల్ పార్లమెంటు అంటే సీఎంకు ఎందుకు భయం
- నాపై మూడుసార్లు హత్య చేయించిండ్రు.. దోపిడి పాలనకు చరమ గీతం పలకాలి
- ఆర్ఎస్.ప్రవీణ్‌ని గెలిపించుకుందాం: గువ్వల బాలరాజు
- కొండచిలుమాల చలి చీమల బలమా తాడోపేడో తేల్చుకుందాం..
- ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ పార్లమెంటు అభ్యర్థి వెల్లడి




ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)–చారకొండ వెంకటేష్ ఏప్రిల్ 5:

**బీఆర్ఎస్ పార్టీ అంటేనే** పేదల పార్టీ ప్రజల పార్టీ అని నాగర్ కర్నూల్ పార్లమెంటు బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నాడు. శుక్రవారం పార్లమెంటు స్థాయి అచ్చంపేట ముఖ్య కార్యకర్తల సమావేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల బాలరాజు అధ్యక్షతన సన్నాహక సమావేశం ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. నేను పక్కా లోకల్, ఈ ప్రాంతంలో విద్యాబుద్ధులు నేర్చు కొని ఎంతో ఉన్నత శిఖరాలకు అధిరోహించన్న న్నరు. డబ్బుల కోసం ఆశపడకుండా బడుగు బల హీన వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం రాజకీయా ల్లోకి వచ్చానన్నారు. రాజకీయాల్లోకి వస్తే పేదల బ్రతుకులు మార్చడానికి మిగతా 2లో..

# మైలారం గ్రామంపై క్వాజ్ మైనింగ్ చిచ్చు





(మొదటిపేజీ తరువాయి..)

గ్రామానికి అనుసరించుకొని ఉన్న గుట్ట పనులు చేపడుతున్న విషయం తెలుసుకొని ముక్కుమ్మడిగా సంఘటన స్థలానికి చేరుకొని జెసిపి ఎన్ని వెనక్కి పంపించారు. అంతటితో ఆగకుండా మైనింగ్ డైరెక్టర్ వేణు తో గ్రామస్తులు వాగ్వాదానికి దిగారు. నాకు ప్రభుత్వం 21 – 10 – 2021 తేదీన మైలారం గ్రామం గుట్టపై పూర్తి హక్కులు మైనింగ్ కంపెనీకి ఇవ్వడం జరిగిందని డైరెక్టర్ వేణు తెలిపాడు. గుట్ట మొత్తం 120 ఎకరాలు ఉండగా అందులో 24 హెక్టార్స్ కు పర్మిషన్ ఇవ్వడం జరిగింది.

**మా గ్రామానికి మైలారం గుట్ట అన్నిటికి జీవనాధారం..**


మైలారం గుట్ట మా గ్రామానికి గుడ్డు, గోదా, శుభకార్యాలకు ప్రతి దానికి జీవనాధారం అని గుట్ట జోలికొస్తే ముందు మా ప్రాణాలు తీసి గుట్ట తవ్వకాలు చేపట్టాలని గ్రామస్తులు ముక్తకంఠంతో మైనింగ్ వారిని అడ్డుకున్నారు. ఇట్టి విషయంపై అచ్చంపేట సీఐ రవికుమార్, బల్మూరు ఎస్సై బాలరాజ్ సంఘటన స్థలానికి చేరుకొని గ్రామస్తులను మైనింగ్ వారిని సమన్వయంతో ఒక దగ్గరికి చేర్చి ఎలాంటి వివాదాలకు కావులేకుండా శాంతియుతంగా ముందుకు వెళ్లే విధంగా ప్రతి ఒక్కరు సహకరించాలని సిఐ వారికి వివరించారు. పూర్తి ఆధారాలతో ప్రభుత్వం మైనింగ్ వారికి గుట్ట తోవ్వడానికి అనుమతులు ఇచ్చారని గ్రామస్తులు అడ్డోస్తే మైనింగ్ వారికి మా తరపున ప్రొటెక్షన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని గ్రామస్తులకు తెలిపారు. ఏదైనా ఉంటే లీగల్ గా చూసుకోవాలని అల్లలకు తావివ్వొద్దని చెప్పడం జరిగింది.

**కొంతమంది స్వార్థంతో తప్పుడు తీర్మానం సృష్టించారు?**

మైనింగ్ వారితో కుమ్మక్కై గ్రామానికి చెందిన పెద్దలు కొంతమంది అనుకొని తప్పుడు తీర్మానం గ్రామపంచాయతీ ఇచ్చినట్లు సృష్టించినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. గ్రామానికి హాని జరుగుతుందంటే మెజార్టీగా అందరి సంతకాలలు సేకరించి తీర్మానం చేయాలి కానీ, కొంతమంది స్వార్థపరుల వల్ల మైనింగ్ వారితో చేతులు కలిపి తప్పుడు నివేదికలు తేవడం పై గ్రామస్తులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు.

**మైనింగ్ చేపడితే ముందు మా ప్రాణాలు తీసి పనులు మొదలు పెట్టండి**

మైలారం గుట్టకు ఇరువైపులా శివాలయం, మారెమ్మ గుడి, లక్ష్మీనరసింహస్వామి ఆలయం, వెంకటేశ్వర స్వామి ఆలయం ఉన్నాయి. ఆ స్వామివారి దీవెనలతో మైలారం గ్రామం ఇప్పటివరకు ప్రశాంతంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. పురాతనమైన ఆలయాలు కొండకు అనుసరించుకొని ఉన్నాయన్నారు. ముందుగా మైనింగ్ వారు గుట్టను తొలగించాలంటే మా ప్రాణాలు తీసి ఆ తర్వాత మీ పనులు చేపట్టుకోవాలని ముక్తకంఠంతో అంటున్నారు. ఇట్టి విషయంపై గత మూడు సంవత్సరాల క్రితం వివాదాస్పదంగా మారడంతో ఆనాటి ప్రభుత్వం మైనింగ్ చేపట్టొద్దని ఆదేశాలు జారి చేయడం



జరిగిందని తెలిపారు. శుక్రవారం గ్రామస్తులు అంత మైనింగ్ వారిని నిలదీయడం పట్ల ఒక్క రోజుకు వాయిదా పడింది... మళ్లీ శనివారం మైలారం గుట్ట వివాదం ఏ విధంగా మలుపు తిరుగుతుందో వేచి చూడవలసిందే....?



---

## కళా రథకుడు డాక్టర్ మల్లెపూల వెంకటరమణకు ఆత్మీయ సత్కారం

(మొదటిపేజీ తరువాయి..)

చప్పట్ల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళా రథకుడు బి.జె.పి సాంస్కృతిక సెల్ కన్వీనర్ అమ్మా అనాధాశ్రమం ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ మల్లెపూల వెంకటరమణ హాజరై వారు ప్రసంగిస్తూ ఇంత చక్కటి కార్యక్రమాన్ని సమీర్ అండ్ సంతోష్ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అధ్యక్షులుగా వారికి నా అభినందనలు అలాగే పుట్టినరోజు జరుపుకుంటున్న చంద్రశేఖర్ శాస్త్రికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు మరియు ఈ కార్యక్రమానికి బి.జె.పి సిటీ కార్యవర్గ సభ్యులు వంశీకృష్ణ మరియు జైహింద్ రమాదేవి సమీర్ పరిమిల గాయని గాయకులు పాల్గొని చంద్రశేఖర్ శాస్త్రి బర్త్ డే ను విజయవంతం చేశారు. అనంతరం మల్లెపూల వెంకటరమణకు ఆత్మీయ సత్కారం చేయడం జరిగింది.

## బీఆర్ఎస్ అంటేనే పేదల, ప్రజల పార్టీ

(మొదటిపేజీ తరువాయి..)

అనువుగా ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. సావు నోట్లో తలపెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ ఆశీస్సులతో మీ బిడ్డగా మీ ముందుకు వచ్చానని నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి పార్లమెంటుకు పంపాలన్నారు. జొన్న రొట్టెకు, దుబ్బ రొట్టెకు మధ్య జరుగుతున్న యుద్ధమని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని ఉద్దేశించి ఈ సందర్భంగా విమర్శించారు. గతంలో రెండుసార్లు పార్లమెంటు అభ్యర్థిగా ఎన్నికైన మల్లురవి ఈ ప్రాంతం గురించి ఎన్నిసార్లు తన గొంతుకను వినిపించడని అన్నారు. డాక్టర్ గా ఉండి పార్లమెంట్ స్థాయిలో ఎక్కడైనా ఒక్కరినైనా డాక్టర్లు చేశారా అని గుర్తు చేశారు. స్థానికేతరుడైన మల్లురవి ఎంపీగా పోటీ చేస్తున్నందున ఈ ప్రాంత వాసులు గుర్తించవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో ఎన్నో ఉన్నత పదవులు స్వీకరించి నియోజకవర్గ అభివృద్ధికి ఇంతవరకు సహకరించారో ప్రజలే ప్రశ్నించాలన్నారు. నిన్న మొన్నటిదాకా బి అర్ ఎస్ పార్టీ లో ఉండి నేడు బిజెపి పార్టీలో వెళ్లిన రాములు తన ఐదేళ్లలో కేవలం ఆరు సార్లు మాత్రమే పార్లమెంటులో తన గొంతు వినిపించిన నాయకుడని, ఇలాంటి నేతలు మనకు అవసరమా అంటూ కార్యకర్తలు, నియోజకవర్గ ప్రజలు ఎంతైనా ఆలోచించాలన్నారు.

**దోపిడి పాలన అంతమొందించేంతవరకు వరకు..**

దేశంలో, రాష్ట్రంలో ఆగదు ఆగదు.. ఆకలి పోరు ఆగదు.. దోపిడి పాలన అంతవరకు ఆకలి పోరు ఆగదు అని గద్దర్ పాడిన పాటను గుర్తు చేస్తూ.. పాట రూపంలో కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న తెలంగాణ ద్రోహులను ఇంటికి పంపుదాం అని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో భగీరథ నీళ్లు సరఫరా చేయలేక ఈ ప్రభుత్వం నల్లగొండ జిల్లాలో ప్రజలకు విషపు నీళ్లు ఇచ్చే స్థితికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిందని ఘాటుగా విమర్శించారు. నాయకత్వం హోదాతో రాదని గుండె ధైర్యంతో వస్తుందన్నారు. గతంతో ప్రాణాలను పణంగా పెట్టి సుమారు వందమంది నక్సలైట్లను జనజీవనంలోకి తెచ్చామన్నారు. నా జీవితం ఏదో రాయాల్టిగా ఉన్నారని మీరందరూ అనుకుంటున్నారు అది తప్పు అని నేటికీ నేను కిరాయి ఇంట్లోనే జీవనం గడుపుతున్నన్నరు. నాకు కావలసింది నా ఇల్లు ముఖ్యం కాదు, ప్రజల నివాసాలు ముఖ్యమని గుర్తు చేశారు. గురుకులాల సెక్రటరీగా ఉన్నప్పుడు అప్పటి సీఎం కేసీఆర్ సహకారంతో రాష్ట్రంలో 1000 గురుకులాలతో పాటు పూర్ణ ఆనంద్ లాంటి దళిత గిరిజన బిడ్డలను ప్రపంచం గర్వించే విధంగా ఎవరెస్టు శిఖరానికి ఎక్కించి ప్రపంచ రికార్డులు సృష్టించామన్నారు. నేడు జరుగుతున్న ఎన్నికల యుద్ధం కొండచిలువులకు చలి చీమలకు జరుగుతున్న యుద్ధం అన్నారు. జొన్న రొట్టెలు దిబ్బ రొట్టెల మధ్య పోరాటమన్నారు. డబ్బులు సంపాదించేందుకు రాలేదు కేవలం పేద ప్రజలను విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లి నిలబెట్టడమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానన్నారు.

**మాయమాటలు చెప్పి సీఎం పీఠం ఎక్కారు..**

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవి గెలుపు కోసం సుమారు వెయ్యి కోట్లు పెట్టి గెలిపించుకునేందుకు జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావుకు సీఎం ఆదేశాలు ఇచ్చారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. డబ్బులు సంపాదించేందుకు రాలేదు కేవలం పేద ప్రజలను, విద్యార్థులను ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లి నిలబెట్టడమే లక్ష్యంగా రాజకీయాల్లోకి వచ్చానని, వలస బిడ్డ అయిన డాక్టర్ మల్లు రవిని ఖమ్మం కు సాగనంపుతూ... నేను పక్కా లోకల్ నా గెలుపు కోసం నేటి నుండి ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో పనిచేయాలని పిలుపునిచ్చారు. అంతకుముందు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ.. నాపై దాడులు కుట్రలు కుతంత్రాలు ఎన్ని చేసిన ప్రజల కోసం నిలబడతానని నేనే పార్లమెంటు అభ్యర్థిని అవుతానని అనుకున్న మాట వాస్తవమని అధిష్టానం అనుమతిస్తే అందుకు సిద్ధంగా ఉన్న విషయం నిజమన్నారు. కానీ మాజీ సీఎం కేసీఆర్ ప్రకటించిన ఆర్ఎస్ ప్రవీణ్ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పాటుపడుతూ ఈ ప్రాంతం నుండి అత్యధిక మెజార్టీ తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. పగలు పతికారాలు నా నిజం కాదని గతంలో యురేనియం మైనింగ్ లాంటి నల్లమల లో ఎక్కడ జరిగిన ముందుగా ఆ గుణపం నా గుండెల్లో దిగాలని, లేదంటే దీనిని అనుమతించేది లేదని ఆనాడు చేసిన శపథం నేటికి కట్టుబడి ఉన్నామన్నారు. ఈ సమావేశంలో సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అభిలాష్, మునిసిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, జడ్పిటిసి రాంబాబు నాయక్, చెన్నకేశవులు, టిఆర్ఎస్ పార్టీ కుటుంబం వందలాదిగా పాల్గొన్నారు.






# ఆర్థిక క్రమశిక్షణయే మధ్యతరగతి జీవితాలకు ఓ.. సరియైన దిశానిర్దేశం!

నేటి సమాజంలో వారసత్వ సంపదల మూలంగా అత్యున్నత స్థాయికి చేరుకున్న సంపదపరులకు దీటుగా తాము తీసిపోమన్న రీతిలో వారిని పోల్చుకుంటూ అదే ఆడంబరాలను, ఆర్భాటాలను మొక్కవోని రీతిలో నిర్వహించటం ఇటీవల కాలంలో మరీ ముఖ్యంగా మధ్యతరగతి వర్గాల్లో కనిపిస్తున్న వాస్తవరూపం.

ఈ ఆర్భాటాల వల్ల ఆర్థికంగా చితికిన పేద మధ్యతరగతి వర్గాలు కోకొల్లలుగా కనిపిస్తాయి. ఈ పోలికల ద్వారా తాత్కాలికంగా ఆనందం అనే లబ్ధి పొందినప్పటికిని, దీర్ఘకాలికంగా మాత్రం కుదేలు స్థాయి నుండి కుదుటపడే స్థాయి వరకు ఎదగటం కత్తి మీది సామే అవుతుంది. ఆ ప్రభావం మూలంగా అత్యవసర అవసరాలు తీర్చుకునే క్రమంలోనూ,సమాజంలో ఆ కుటుంబానికి ఉన్న గౌరవం కూడా మట్టి పాలయ్యే ఉదాహరణలున్నాయి.ఇది ఓ అనాగరిక,అశాస్త్రీయ ఆలోచనలకు తార్కాణంగా చెప్పుకోవచ్చు.

దిగువ తరగతి వర్గాల్లో ఈ భావం కనిపించకపోయినప్పటికిని, ఎగువ మధ్య తరగతి వర్గాలు ఈ అనవసర భావజాల%శీ% ఆర్భాటాలన్నీ భుజాన వేసుకొని చతికిలబడి చితికి పోతున్న కుటుంబాల వ్యవహార శైలిని చూస్తే మనసున్న మనుషుల గుండె తరుక్కుపోకమానదు.

పిండి కొద్దీ రొట్టె అన్నట్లుగా వారి వారి స్తోమతకు తగ్గట్టుగా కార్యాలు చేస్తే అది పదిమందీ మెచ్చుకుంటారు.ఆ కుటుంబం ఆరోగ్యంగా మనగలుగుతుంది.

తాత్కాలికంగా కొంత మానసిక క్షోభకు గురైనప్పటికీ దీర్ఘకాలికంగా వారి కుటుంబం ఆనందంతో ఉంటుంది.ఈ విషయంలో పాతతరం వారు కొంత మెరుగే అనవచ్చు. ప్రతి విషయంలో మొహమాటానికి తావీయకుండా ,శాశ్వత ఆలోచనకు పునాది వేయడంలో వారు విజయవంతమైనారని చెప్పక తప్పదు.

నాడు ఉమ్మడి కుటుంబాల నేపథ్యంతో వారు సాగించిన జీవనం, పటుత్వమైన ఆర్థిక క్రమశిక్షణయే అనక తప్పదు.

వారు ప్రాముఖ్యమైన పండుగ రోజులను సైతం సాంప్రదాయ రీతుల్లో జరుపుకుంటూనే, డబ్బు ఖర్చు పెట్టే క్రమంలో ఆచి తూచి అడుగేసిన సందర్భాలు, ఉదాహరణలెన్నో మనకు కనిపిస్తాయి.

ఏదేమైనప్పటికీని వారి సంతానం బహు ఎక్కువే. అంతకుమించి,అనారోగ్య సమస్యలూ ఎక్కువే, సభ్యుల సంఖ్య కనుగుణంగా అనుబంధ కార్యాలు మరీ ఎక్కువే.ఆనాడు ఆడంబరాలకు పోయి
అపసోపాలు పడ్డ కుటుంబాల సంఖ్య పరిమిత సంఖ్యలోనే ఉండేది. ఒకరోజు భాగోతానికి మూతి మూసాలు కొరుక్కోవడమేమిటన్న బావుకత బలంగా ఉన్న రోజులవి.పెళ్లిళ్లు తమ ఇంటి ఆవరణలో చేసుకోవడం మొదలు, పెళ్లి పందిరి తదితర అలంకరణల్లో స్థానిక వనరులనే సమకూర్చుకోవడంతో పాటుగా,కళాత్మకంగా ఏర్పాటు చేసుకోవడం.తమ శక్త్యానుసారం అతిథి గణాన్ని ఆహ్వానించడం.కుటుంబ సభ్యులందరి సహకారంతో,ఐక్యతతో వీలైనన్ని శుభకార్యాలలో ఎవరికి వారుగా పనులను చక్కదిద్దుకునే క్రమంలో సహకరించుకునే ధోరణితో ఉండడం. ఎలాంటి ధాంభికానికి తావీయకుండా, ప్రతి పైసా ఖర్చు పెట్టే క్రమంలో అత్యంత విలువైనదిగా చూడటాన్ని వారి నుండి మనం ఎంత నేర్చుకున్నా తక్కువే అని చెప్పక తప్పదు.

ఈ కాలంలో బొడ్రాయి పండుగ, గ్రామ దేవతల పేరన జరిగే ఇంటి పండుగలు, పుట్టినరోజు,వివాహ దినోత్సవాలు,కర్మ కార్యాలు, కందూరు పేర ఖర్చులు, అనవసర పెళ్లి తంతులు, అలంకరణ వస్తువుల కొనుగోళ్లు, బహుళ అంతస్తుల భవననిర్మాణాలు, మోటారు వాహనాల కొనుగోళ్ళు, కార్పొరేట్ చదువులపై మోజులు,స్మార్ట్ ఫోన్ల కొనుగోళ్ళు,ఇంట్లో
గృహ వినియోగ వస్తువుల కొనుగోళ్లు,సినిమాలు,షికార్లు, కాలక్షేపం టూర్లు, ఇవన్నీ కూడా ఆ కుటుంబాన్ని సమీప భవిష్యత్తులో ఆర్థిక%శీ%గా దిగజార్చే చర్యలే అనక తప్పదు. మింగ మెతుకు లేదు మీసాలకు సంపంగి నూనె అన్నరీతిలో బడాబాబులను పోల్చుకుంటూ, ముఖ్యంగా నేటి యువత ఈ విషయంలో తమ కుటుంబ
పెద్దలపై పెరుగుతున్న ఒత్తిళ్లు వారిని మరింత మానసికాంధోళనకు గురిచేస్తున్నా యనడంలో సందేహం లేదు. నేటి తరానికి సరైన అవగాహన కల్పించే కోణంలో సామాజిక వేత్తలు, ప్రచారమాధ్యమాలు, ఆ దిశగా కృషి చేయాల్సిన చారిత్రక సత్యముందన్నది మరువరాదు.



**పరాంకుశం రఘు నారాయణ**

**గ్రామం :తొర్రూరు, మహబూబాబాద్ జిల్లా**

**చరవాణి సంఖ్య: 9949749987**

# వనపర్తిలో బిజెపి సత్యాగ్రహ దీక్ష



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ శుక్రవారం సత్యాగ్రహ దీక్ష చేపట్టింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి ఆదేశాలతో కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి సూచన మేరకు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో దీక్ష చేసినట్లు కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు మద్దిగట్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు అదనంగా 500 రైతు భరోసా తో ప్రతి రైతుకు 15 వేలు ఇవ్వాలని పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 25 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, జడ్పీ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి నాయకులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి శ్రీనివాస్ గౌడ్ రామ్ రెడ్డి రాజశేఖర్ విష్ణువర్ధన్ రెడ్డి వెంకటరామిరెడ్డి బీచుపల్లి నాయుడు రాధమ్మ జ్ఞానేశ్వర్ సుమిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వెల్టూర్ లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్:** మండల పరిధిలోని వెల్టూర్ గ్రామ పంచాయతీ అవరణంలో శుక్రవారం డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన దళిత నేత %ణూ% .మహేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం, సామాజిక సమానత్వం కోసం అనగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఉత్తమ పార్లమెంట్ మెంబర్ గా, కుల రహిత సమాజం కోసం, అహర్నిశలు పోరాడిన బాబు జగ్జీవన్ రామ్ అని, సంఘ సంస్కర్తగా, మాజీ ఉప ప్రధానిగా తన పరిపాలన దక్షతతో భారతదేశానికి విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను స్మరించుకున్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు తిరుపతయ్య, గుండెల చంద్రమోహన్, గుండెల ఆంజనేయులు, బండి రాజు (రిపోర్టర్),జమ్ములయ్య, పట్నం సత్తయ్య, మల్లక్ సురేష్ , బండి ప్రవీణ్, దయ్యాల అంజన్న, ఎరుకలి శాంతన్న, లింగమూర్తి, బాలరాజు, కుమ్మరి ప్రవీణ్, వెంకట్ రెడ్డి, యాదయ్య, రుక్ముద్దీన్, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.ద

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**పూలమాల వేసి జయంతి వేడుకలలో పాల్గొన్న**
**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

నేటి ఫోకస్ న్యూస్, హౌసింగ్ బోర్డ్: భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ తో కలిసి జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గొప్ప రాజకీయవేత్తగా సామాజిక సమానత్వం కోసం జీవితకాలం పోరాడారని కొనియాడారు ఆయన జీవిత పర్యంతం బడుగు బలహీన వర్గాల అభివృద్ధికై కృషి చేశారని అనేక పదవులను చేపట్టి తనదైన ముద్రను వేశారని సంఘసంస్కర్తగా తన పరిపాలన అధ్యక్షతతో అఖండ భారత వారికి విశేష సేవలు అందించిన మహానుభావుడు డాక్టర్ జగ్జీవన్ రామ్ కొనసాగిస్తూ రేపటి తరాలకు స్ఫూర్తిని అందించాల్సిన బాధ్యత మన



అందరిపై ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నో సంస్కరణాలను అమలు చేసిన మానవతావాది డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్

*ఆ మహనీయునికి ఘనంగా నివాళులు: జంపన ప్రతాప్*

**ఫోకస్ న్యూస్, కంటోన్మెంట్:** భారత ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా న్యూ బోయినపల్లి చిన్నతోకట్ట లో జాజుల క్రాంతి ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ... అంటరానితనం రూపుమాపేందుకు



జగ్జీవన్ రామ్ విశేషంగా కృషి చేసారని చెప్పారు. దళితుల సామాజిక రాజకీయ హక్కుల కోసం అయన పాత్ర ఎనలేనిదని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు.



ఈ కార్యక్రమంలో కొండల్ యాదవ్, జాజుల కిరణ్, జాజుల సాయి, పవన్, ముకేశ్ యాదవ్, జాజుల పరమేష్, వేణు, హరి, తదితరులు పాల్గొన్నారు.

## భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

**జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతి రెడ్డి , కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ పీసీసీ సభ్యులు**







**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 05:** స్వతంత్ర సమరయోధులు భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి,ఇంచార్జి హనుమా%శీ%డ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ తొర్రూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సోమా రాజశేఖర్ ఆధ్వర్యంలో స్థానిక పాల కేంద్రంలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పట్టణ కాంగ్రెస్ శ్రేణులుపూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మాజీ టీపీసీసీ సభ్యులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి,జిల్లా నాయకులు హనుమా%శీ%డ్ల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ..పాకిస్తాన్ ఇండియా యుద్ధ సమయంలో సైన్యంతో మమేకమై 1971లో బంగ్లాదేశ్ ఏర్పాటుకు భారత ఉప ప్రధానిగా డాక్టర్ బాబు జగ్జీవన్ రావే కీలక పాత్ర పోషించారని అన్నారు. అంతేకాకుండా సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని పోరాటం చేసి గొప్ప సంఘసంస్కర్తగా, స్వతంత్ర సమరయోధుడిగా అలుపెరుగని పోరాటం చేసి భారత మాజీ ఉప ప్రధానిగా సేవలందించినదమహనీయుడు బాబు జగ్జీవన్ రావ్ అని, దేశం కోసం చేసిన వారి సేవలు మరువలేనివన్నారు.అంతేకాకుండా దేశ స్వతంత్రం కోసం, సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. తరతరాలుగా సామాజిక ఆర్థిక వివక్షకు గురవుతున్న దళిత సమాజాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతున్నదని స్పష్టం చేశారు. బాబు జగ్జీవన్ రామ్ వంటి మహనీయుల ఆశయాల సాధన దిశగా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని ఉన్నారు. సమాజంలో సామాజిక ఆర్థిక రంగాల్లో దళితుల ఆత్మగౌరవాన్ని అత్యున్నతంగా నిలిపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళంపెల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జినుగా సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ నర్మాటి గజానంద్,నాయకులు కాందాడి అచ్చిరెడ్డి, జలకం శ్రీనివాస్, హనుమండ్ల నరేందర్ రెడ్డి, నకిరేకంటి కొమరయ్య, బిక్షం గౌడ్ జాటోత్ రవి నాయక్, వెంకట్ రెడ్డి, ధరావత్ సోమన్న, విస్సంపల్లి బాలకృష్ణ, తాళ్ల పెల్లి రమేష్ గౌడ్, కల్లూరి కుషాల్, రామ్ లాల్, తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ రిజర్వేషన్లు సాధిస్తే ఆ రిజర్వేషన్లను పక్కాగా అమలు చేయించింది బాబు జగ్జీవన్ రామ్ - ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జెట్టి ధర్మరాజ !!

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్**



**(నేటి ఫోకస్ న్యూస్ ఏప్రిల్ 5) :** అంబేద్కర్ రిజర్వేషన్లు సాధిస్తే ఆ రిజర్వేషన్లను పక్కాగా అమలు చేసింది బాబు జగ్జీవన్ రామ్ అని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు అన్నారు. ఉన్నతమైన చదువు, ఆశయాల తోనే ప్రతి ఒక్కరి జీవితం బాగుపడుతుందని, బాబు జగ్జీవన్ రామ్ జయంతి పెద్ద ఎత్తున జరుపుకోవడం మహనీయుల జీవిత చరిత్ర నేటి యువత తెలుసుకోవాలని సబ్బండ వర్గాల నేత ఎస్సి, ఎస్టీ బీసీ మైనార్టీ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు జెట్టి ధర్మరాజు అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ 116 జయంతి సందర్భంగా. దళిత సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నాగర్ కర్నూల్ పట్టణంలోని పాత కలెక్టరేట్ సమీపంలో గల బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ.... మారుమూల కుటుంబంలో పుట్టి అత్యుత్తమ ఉప ప్రధాని స్థాయికి ఎదగడానికి వారు చేసిన కృషి ఎనలేనిదని మహనీయుల ఆశయ సాధనకు మనందరం పాటుపడాలని, బాబు జగ్జీవన్ రామ్ అనేక మంత్రి పదవులు ఇచ్చినా కూడా ఆ పదవులకు వన్నెతెచ్చిన మహానీయుడని ఆయన కొనియాడారు. నేటి యువత మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకుని గుణాత్మకమైన విద్యా విధానాలు నేర్చుకుని ఉన్నత పదవులు చేపట్టి నేటి సమాజం గుర్తుండిపోయేలా సేవా ఫలాలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి చదువు చాలా ముఖ్యమని, జగ్జీవన్ రామ్ కూడా ఈ స్థాయిలో ఉన్నారంటే ఆయన యొక్క చదువె అని, వంద శాతం వారి చదువే వారి జ్ఞానాన్ని నేర్పించిందని ఉన్నారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు గడ్డం విజయ్ అచ్చంపేట శ్యామ్ గగ్గ లపల్లి చంద్రయ్య కొమ్ము బాలరాజు తదితరులు పాల్గొన్నారు .

## 40 సంవత్సరాల పార్లమెంటేరియన్‌గా ఉండి ఎన్నో చట్టాలను అమలు చేసిన ఏకైక వ్యక్తి బాబు జగజీవన్ రామ్







**దళితుల అభ్యున్నతికి కృషిచేసిన మహనీయుల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్**

**పార్టీలకతీతంగా బాబుజి జయంతి వేడుకలు**





**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** 40 సంవత్సరాలు పార్లమెంటరీయాన్ గా పనిచేసిన, భారతదేశ ఉప ప్రధాన మంత్రి, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలను, కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మాదిగ సంఘాల ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. 3వ వార్డు బలంరాయి చౌరస్తాలో డి.బి దేవుడు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా మల్కాజ్ గిరి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నేతలు వెన్నెల గద్దర్, శ్రీ గణేష్ అమరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్ మన్నే క్రిశాంక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు నివేదిత, ముప్పిడి మధుకర్, బిజేపి నేతలు టి.ఎన్ వంశ తిలక్, బానుకో నర్మద మల్లికార్జున్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టి.ఎన్ శ్రీనివాస్, బోర్డు మాజీ సభ్యులు జక్కుల మహేశ్వర్ రెడ్డి, పాండు యాదవ్, ఎమ్మార్పీఎస్ నేతలు ఎన్.వై అశోక్, ఇటుక శ్రీ కిషన్ మాదిగ, ఇటుక గోపి మాదిగ, తదితరులు హాజరై, బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ... అంటరానితనం రూపుమాపడానికి ఎంతో కృషి చేశారని, దళితులకు అన్ని రంగాలలో అవకాశాలు కల్పించాలని, తను కేంద్రమంత్రిగా 40 సంవత్సరాలు పార్లమెంటేరియాన్ గా ఉండి అనేక చట్టాలను అమలు చేశారని ఆయన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పార్టీలకు, సంఘాలకు అతీతంగా నాయకులు, మహిళలు యువకులు హాజరై ఘనంగా నివాళులర్పించారు.

## ఎండాకాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో**



**మహబూబాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)ఏప్రిల్ 05:** ఎండాకాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీరు అందించడంలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో శుక్రవారం మహబూబాబాద్ మండలం గుండాలగడ్డ తండా గ్రామపంచాయతీ, పరిధిలో ఓపెన్ వెల్ త్రాగునీరు అందించే సోర్సులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎండాకాలం దృష్ట్యా భూగర్భ జలాలు అడుగంటిపోయిన నేపథ్యంలో ప్రజలకు త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ స్థానిక వాటర్ సోర్సుల ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాలు జారీ చేశారని అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. రిపేరులో ఉన్న మిషన్ భగీరథ పైప్ లైన్లు వెంటనే రిపేర్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆయన వెంట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు స్పందన, ఉపేందర్ యాదవ్ తదితరులు ఉన్నారు...



## ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**హాజరైన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**



**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ ఏప్రిల్ 4 :** అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ కూడా నీ దగ్గర ఏర్పాటు చేసిన శ్రీ బాబు జగ్జీవన్ రావ్ జయంతి సభలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ శ్రీ బాబు జగ్జీవన్ రామ్ యొక్క సేవలను కొనియాడుతూ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు మాజీ ఉప ప్రధాని శ్రీ బాబు జగ్జీవన్ రావు గారి యొక్క సేవలను కొనియాడారు. సామాజిక న్యాయమే ఊపిరిగా. అణగారిన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా.. జీవితాంతం కృషి చేసిన మహానుభావులు.. విశిష్ట పార్లమెంటేరియన్..మాజీ ఉప ప్రధానమంత్రి.. దేశ తొలి కార్మిక శాఖామాత్యులు.. శ్రీ డా. బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా.. ఆ మహనీయునికి నా నమస్సులు.. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మాదిగ దండోరా దళిత సంఘాల నాయకులు మస్తాన్, మోపతయ్య, అంతటి మల్లేష్,పాత్కుల శ్రీశైలం, శత్రు నాయక్, రాజగోపాల్,భరత్ కుమార్,బుచ్చి రాములు, సాంబయ్య మరియు కార్యక్రమంలో నిర్వాహకులు కాసిం మహేష్ తదితరులు పాల్గొన్నారు